విశాలాంధ్ర
వందా వివరాలు

దిన పత్రిక 16 పైసలు

	పోస్టుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-88	రు 5-20
3 నెలలకు	14-60	15-60
6 నెలలకు	29-20	31-20
సంవత్సరమునకు	58-40	62-40

ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No: 75301 ఉదయం ★★★ Regd No H/V1/47

విశాలాంధ్ర

704783

పంపుటి 23 పంచిక 349 | విజయవాడ 19-3-74 మంగళవారం | 4 పేజీలు 16 పైసలు

రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకరు రాజీనామా

హైదరాబాద్, మార్చి 18

తెలంగాణా ప్రణాళికాభివృద్ధి బోర్డు వైస్‌చైర్మన్‌గా నియమితులైన శ్రీ పి. జగన్నాథరావు నేడు శాసనసభ డిప్యూటీ స్పీకరు పదవికి రాజీనామా చేశారు.

ఈ విషయాన్ని స్పీకరు శ్రీ పి. శంగారెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

రు. 17.2 కోట్ల లోటుతో తాత్కాలిక బడ్జెట్ సమర్పణ

రు. 128.39 కోట్ల పెట్టుబడితో 74-75 వార్షిక ప్రణాళిక

హైదరాబాద్, మార్చి 18

ఉభయ శాసనసభలలో నేడు సమర్పించబడిన 1974-75 సంవత్సరపు "ఓట్ ఆన్ అకౌంట్" బడ్జెట్‌లో మొత్తంమీద రు. 17.2 కోట్లు లోటు చూపబడింది.

రెవిన్యూ శాఖలో రు 14.71 కోట్లు మిగులుచూపించబడింది. మొత్తం పెట్టుబడి వ్యయాన్ని వసూళ్ళనలోకి తీసుకుంటే రు 17.2 కోట్లు లోటు చూపబడింది. 1973-74 సంవత్సరపు రు. 15.82 కోట్ల లోటుతో కలిపితే మొత్తం లోటు రు 33.02 కోట్లకు పెరుగుతుంది.

ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను నేడు శాసనసభలో ఆర్థికమంత్రి శ్రీ నూతన రావు తుం దారెడ్డి ప్రతిపాదించారు. శాసనమండలిలో ఇరిగేషన్‌మంత్రి శ్రీ పి. కృష్ణమూర్తి నాయుడు ప్రతిపాదించారు.

1974-75 సంవత్సరంలో రెవిన్యూ ఆదాయం 448.70 కోట్లు వుంటుందని అంచనా వేయబడింది. 1973-74 సంవత్సర సవరించబడిన బడ్జెట్‌లో రెవిన్యూ ఆదాయం రు. 410 కోట్లు వుంది. పన్ను ఆదాయం రు 229.95 కోట్లుగా చూపబడింది. 1973-74 సవరించబడిన అంచనాలో ఈ ఆదాయం రు.213.25 కోట్లు వుంది.

వచ్చే సంవత్సరం రెవిన్యూ శాఖలో వ్యయం రు 434.08 కోట్లు సవరించబడిన అంచనాల ద్వారా ఈ సంవత్సర వ్యయం రు. 415.31 కోట్లు వుంటుందని ఆర్థిక మంత్రి తెలియచేశారు.

1974-75 సంవత్సర వార్షిక పెట్టుబడి రు. 136.94 కోట్లు వుంటుంది. అంతర్గత ప్రణాళికేతర అంశాలుగా వుంటూవచ్చిన కొన్నింటిని ఈసారి వార్షిక ప్రణాళికలో చేర్చటం జరిగింది. గత సంవత్సరంతో పోల్చి చూసినట్లయితే 1973-74 సంవత్సరపు సవరించబడిన వార్షిక ప్రణాళిక రు 81.28 కోట్లు కాగా 74-75 సంవత్సర వార్షిక ప్రణాళిక రు. 128.39 కోట్లు వుంటుందని ఆర్థిక మంత్రి తెలిపారు.

ఇరిగేషన్ పథకాలకు 25 శాతం విద్యుత్ పథకాలకు 36 శాతం కేటాయింపబడినది. అంటే యీ రెండింటికి మొత్తం వార్షిక ప్రణాళిక పెట్టుబడులో 61 శాతం కేటాయింపబడింది.

వ్యవసాయానికి రు 15.35 కోట్లు కేటాయించటం జరిగింది.

ఆర్థికమంత్రి నాలుగు మాసాలకోసం వుద్దేశించి సమర్పించిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు యిలా వున్నాయి:

ప్రస్తుత సంవత్సరంలో ఆహార ధాన్యాల వుత్పత్తి యిదివరలో యున్నదుగా లేని 80 లక్షల టన్నులకు పైగా వుంటుంది.

వ్యవసాయరంగంలో ఎరువుల వుత్పాదనకంగా వున్న మా ఉనికి మేగాని పారిశ్రామిక రంగంలో మాత్రం అంతగా లేదు.

ధరలను అదుపులో పెట్టే ముఖ్య సాధనాలు రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లో లేవు కాగా నిరవధికంగా ధరలు పెరిగిపోవటమనేది దేశవ్యాపితంగా అంతేగాక ప్రపంచ వ్యాపితంగా జరుగుతున్న సంఘటన. మొత్తం దేశంతో పోలిస్తే మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి అనుకూలమైన వాతావరణం వున్నదని ఆర్థికమంత్రి అభిప్రాయపడ్డారు.

ఈ సంవత్సరము అత్యధికంగా విత్తనం 6 లక్షల టన్నుల ఆహార ధాన్యాలలో 10 లక్షల టన్నులకు అమ్మటానికి సేకరించబడినవి.

కాస్త వర్షపాతపై కంట్రోలు వస్తువులను పరిగ్గా సంపిణీ చేసేందుకు రాష్ట్రమంతటా 13320 చౌక ధరల దుకాణాలు యేర్పాటు చేసేందుకు కలెక్టర్లకు ప్రభుత్వం అధికారమిచ్చింది.

కేంద్ర ఆర్థిక సంఘం ఏ పాయింట్ వల్ల కేంద్రమంచి వస్తువుల సహాయక గ్రాంట్ క్రింద రూ 77.01 కోట్లు అందితగలవు.

రుణాల చెల్లింపు నిలిచిపోవటం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ ప్రణాళికలో మనమూరే మనూలతోబాటు రూ 191.20 కోట్ల వరకు వుంటుంది.

వ్యవసాయిక వుత్పత్తిని అధికం చేసేందుకు ఎక్కువ దిగుమతిపోల్చే రకాల కార్యక్రమాన్ని 1974-75 లో 22.14 లక్షల హెక్టార్లకు విస్తరించబడుతుంది.

1973-74 లో మన ఎరువుల వినియోగం ఎరువుల గరిష్ట స్థాయిలో వుపయోగించగల మన సామర్థ్యం బట్టి 1974-75 లో ఎరువుల కేటాయింపులు జరగాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాము.

పాత్ర నర్సరీలను అభివృద్ధికి ప్రాధాన్యత యివ్వబడుతుంది. వచ్చే యేడాది అన్నం, జొన్నలపై గూడెందర్ల కొత్త పాడి కేంద్రాలను యేర్పాటు చెయ్యాలని నల్గొండ, మెదక్ జిల్లాల్లో వద్ద, పశ్చిమగోదావరిజిల్లాలో మరొకటి కొత్త శీతలకేంద్రాలను యేర్పాటు చెయ్యాలని హైదరాబాద్ కేంద్ర పాడి క్షేత్రములో ఒక మిల్క్ కేంద్రాన్ని యేర్పాటు చెయ్యాలని వుద్దేశ్యము వున్నది.

సుత్తి నర్సరీలను అభివృద్ధికిగాను మత్స్య సంస్థను ఒక దానిని యేర్పాటు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

పరిశ్రమలు

రాష్ట్రంలోని రెండు ప్రాంతాలలో యున్నదున్న రెండు పారిశ్రామిక సహాయ యస్టేట్లు స్థానే ఒకే సమగ్ర యస్టేట్ని రూపొందించాలని ప్రభుత్వం అనుకొంటున్నది. విశాఖపట్నం ఇక్కడ ఫ్యాక్టరీకోసం భూమి సంపాదించే కార్యక్రమం తృప్తికరంగా కొనసాగుతోంది. సిలర్ నిర్మాణకార్యక్రమం 74-75 లో ప్రారంభం కావచ్చు.

కాండ్లూరు అదిలాబాద్ ఫెర్రోసిండ్ ఎసెంబ్ ప్రాజెక్టుకు సంబంధించి 74-75 లో ప్రారంభం కావచ్చు.

చేనేత సహకార సంస్థల స్థితిగతులను మెరుగు పర్చేందుకై అభివృద్ధి పథకాలను రూపొందించేందుకుగాను అధికారులతోను చేనేత పరిశ్రమ ప్రతినిధులతోను ఒక ప్రత్యేక సంఘాన్ని యేర్పాటుచేయడానికై ప్రభుత్వం నిశ్చయించింది.

నీటి సాగు

నీటిపారుదల పథకాల క్రింద రు 27.50 కోట్లు కేటాయించబడింది.

నాగార్జున సాగర్‌కు రు. 5 కోట్లు యిచ్చి కాక రు 10 కోట్లు కేంద్ర సహాయం అదనంగా అభిస్తుంది.

1975 జూన్ నాటికి అదనంగా 61.200 ఎకరాలకు నీటిపారుదల అభిస్తుంది.

పోచంపాడు ప్రాజెక్టుకు రు 14 కోట్లు కేటాయించబడింది. 1975 జులై నాటికి 1.5 లక్షల ఎకరాలకు నీటి పారుదల వసతి అభిస్తుంది.

గోదావరి బ్యారేజీకు రూ 26 లక్షలు కేటాయించారు.

తుంగభద్ర దుర్గమకాలువ రెండవదశ క్రింద వసతులుగాను రూ 240 లక్షలు కేటాయించబడినవి. గుంటకల్ బ్రాంచి కాలువపని పూర్తిచేసే కార్యక్రమం యీసారి చేపట్టబడింది. మైలవరం అనకట్ట దుర్గమ కాలువ పనిని జేసేవని వచ్చే యేడాది నాటికి కొనసాగించబడుతుంది.

వంశధార ప్రాజెక్టుకు రు 80 లక్షలు విజయనగర్ ప్రాజెక్టు మరమ్మతులకు 60 లక్షలు, నడిపాగిస్తున్న మధ్యరకం పథకాలపని త్వరితం చేసేందుకై రు 230 లక్షలు చిన్నతరహా నీటిపారు పథకాలకు రు 410 లక్షలు కేటాయింపబడినవి.

మధ్యరకం పథకాల పనికి కేటాయించిన దానిలో హెచ్చు భాగం, కాండవ

(మిగతా 3 వ పేజీలో)

బడ్జెట్ సంగ్రహ స్వరూపం

	సవరించబడిన అంచనా 1973-74	బడ్జెట్ అంచనా 1974-75
	(లక్షల రూపాయలలో)	
(ఆ) ప్రారంభ నిల్వ	76 82	1584 00
(బి) రెవిన్యూ శాఖలో ఆదాయం, వ్యయం:		
1. ఆదాయం	41003 69	44878 69
2. వ్యయం	41531 24	43408 20
3. మిగులు (+) లేదా లోటు (-)	(-) 477.53	(+) 1470.49
(సి) రెవిన్యూ వద్దకు సర్దుబాటు చేయని రాబడులు		
1) ఆదాయాలు:		
ఎ. ఓవర్‌డ్రాఫ్ట్ మార్కెట్ రుణాలు	1804 00	3000 00
బి. అభివృద్ధి రుణాలు	14293 00	3000 00
సి. కేంద్ర మంచి రుణాలు	3098.99	6947 43
డి. ఇతర రుణాలు	169 00	135 00
ఇ. డిపాజిట్ల లావాదేవీలు (నికరం)	2034 25	501 51
ఎఫ్. రుణాలు అడ్వాన్సులు	1425 87	1250 28
మొత్తం ఆదాయం	37 313 02	13 887 22
2) చెల్లింపులు		
ఎ. ప్రణాళికా వ్యయం	4276 66	6921 64
బి. ప్రభుత్వరుణం తిరిగి చెల్లింపులు	89.00	1120 77
సి. అభివృద్ధి రుణాలు	14 290 00	4100 00
డి. కేంద్రమంచి రుణాలు	7298 17	3112 60
ఇ. ఇతర రుణాలు	145 29	184 27
ఎఫ్. అప్పులు, అడ్వాన్సులు	2404 17	2260 43
మొత్తం చెల్లింపులు	28494 31	17677 71
(జి) నికరం:	-1181 29	(-) 3190 49
జి. దుర్గమకాలపు నిల్వ	(-) 4622 87	(-) 2203 00

దక్షిణాది రాష్ట్రాలకు ఒకే ఆహార మండలం

కేంద్రానికి అభ్యంతరం లేదని లోక్‌సభలో షిండే ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18

దక్షిణాది రాష్ట్రాలమధ్య ఏకాభిప్రాయం జరిగితే అన్నిరాష్ట్రాలను కలిపి ఒకే దక్షిణ ఆహారమండలం ఏర్పాటుచేసుకుంటేఅందుకు కేంద్రం అభ్యంతరం వుండదని కేంద్ర ఒక సూచన చేసినట్లు నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. సి. షిండే శ్రీ పి. కె. తంద్రవుల్‌కు సమాధానంగా చెప్పారు.

అటువంటి మండలాన్ని ఏర్పాటు చేసుకున్నప్పటికీ కేరళలో ఏర్పాటు చెయ్యబడిన ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను రద్దు చేసేటట్లేదని ఆయన చెప్పారు.

ఎన్నికలకు ముందు నెలలో ఉత్తర ప్రదేశ్‌కు కేంద్ర ఆహార నిల్వలమండలి గణనీయంగా ఎక్కువ కోటాలు ఎందుకు కేటాయించారని వలువురు వేసిన ప్రశ్నలకు రాజకీయాలు కారణంగా ఆహార కోటాలు పెంచలేదని షిండే చెప్పారు.

వెంకటస్వామి కమిటీ సూచించిన జాతీయ ఆహార విధానం మాదనను పరిశీలించామనీ, అది పార్టీకి కాదనీ శ్రీ జ్యోతిర్మయీబసు ప్రశ్నకు షిండే సమాధానం చెప్పారు.

ఆహార కేటాయింపులపై రాష్ట్రాలు డిమాండ్లలో తేడాలు వుండడానికి ఆహార ధాన్యాల కొరత పరిస్థితులు రాష్ట్రాలు కేంద్రం వేసిన అంచనాలలో తేడాలు వుండడమే కారణం అని చెప్పారు.

ఎక్కువగా వాణిజ్యపంటలు పండించే రాష్ట్రాలైన ఎర్నాకులం, మహారాష్ట్ర కేరళలకు కేంద్ర ఆహార నిల్వల నుండి ఎక్కువ సరఫరాలు అందాయని షిండే అంతకుముందే చెప్పారు.

ఉత్తరప్రదేశ్‌కు ఆహారధాన్యాలు 114 వేల టన్నులు కేటాయించమని కోరగా 1973 అక్టోబరు, నవంబరులలో 2.5 వేల టన్నులు మరియు 1974 డిసెంబరు 1974 జనవరి ఫిబ్రవరి నెలల్లో కేంద్ర ఆహార ధాన్యాల కేటాయింపులు 51 వేల టన్నులకు పెరిగాయనీ, ఎన్నికలు జరగవలసివుండడమే ఇందుకు కారణమనీ మాట్లాడారు.

నిల్వల నిర్వహణపట్ల ఆ రాష్ట్రంలో జరిగిన ఆహార ధాన్యాల పోకడను బట్టి ఆ రాష్ట్రానికి ఎక్కువ కేటాయింపడం జరిగిందని షిండే చెప్పారు. ఎన్నికల పని పెట్రోలియం, రసాయనాల శాఖమంత్రి శ్రీ డి. కె. బరువా నేడు రాజ్యసభలో స్పష్టంచేశారు.

ఎర్రియన్ అలసందినుండివచ్చిన రుష్టం క్రూడాయిల్ అమ్మకాన్ని ప్రభుత్వం నిలిపివేసిందని శ్రీ బరువా చెప్పారు.

1974 సంవత్సరంలో దేశంలో నూనె ఉత్పత్తి 3.3 లక్షల టన్నులు ఉండగలదని ఆయన చెప్పారు.

45 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తి అవకాశం

1973-74 సంవత్సరం సీజన్‌లో పంచదార ఉత్పత్తి 45 లక్షల టన్నులు వుంటుందని

(మిగతా 3 వ పేజీలో)

గృహనిర్మాణ విడి భాగాల ఫ్యాక్టరీ

పరిశీలనలో ఉన్నట్లు లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ మార్చి 18

ఇండ్ల విడి భాగాలను తయారు చేసే ఫ్యాక్టరీని మహారాష్ట్ర ప్రభుత్వంలో కలిసి నిర్మించాలన్న హిందుస్థాన్ హౌసింగ్ ఫ్యాక్టరీ ప్రతిపాదనను ప్రణాళికా సంఘం పరిశీలిస్తోందని గృహనిర్మాణ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఓం మెహతా నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

రు 2.4 కోట్లు అర్పయ్యే ఫ్యాక్టరీని బొంబాయిలో నిర్మిస్తారు.

సూనె ప్రస్తావన

భారత సోవియట్ 15 సంవత్సర సహకార ఒప్పందంలో సోవియట్ నూనె సరఫరా చేస్తుందన్న ప్రస్తావన లేదని పెట్రోలియం, రసాయనాల శాఖమంత్రి శ్రీ డి. కె. బరువా నేడు రాజ్యసభలో స్పష్టంచేశారు.

ఏప్రిల్ 9 న సమ్మె

తమిళనాడు ఎన్. జి. ఓల నిర్ణయం

మదురై మార్చి 18

అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఏప్రిల్ 9 న సమ్మె జరపనున్నదని తమిళనాడు ఎన్. జి. ఓ. యూనియన్ కార్యనిర్వాహక సమితి నేడిక్కడ నిర్ణయించింది.

తమ సమ్మె వల్ల సంభవించే నష్టం ఎంతవరకు అనేదిగా కార్యనిర్వాహక సమితి రాష్ట్రంలోని అన్ని ట్రేడ్ యూనియన్లకు విజ్ఞప్తి చేసింది.

దినదినానికి పెరిగిపోతున్న ధరలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడమే సమ్మె ప్రధాన లక్ష్యమని కమిటీ ప్రకటించి తెలిపారు.

ఫిబ్రవరిలో ఉత్పత్తి స్థాయి పెరుగుదల

ప్రభుత్వరంగ పరిశ్రమల్లో

న్యూఢిల్లీ, మార్చి 18

భారీపరిశ్రమల మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన ప్రభుత్వ రంగంలో నెలకొల్పబడిన వివిధ పరిశ్రమలలో గత ఫిబ్రవరి మాసంలో ఉత్పత్తులు పెరిగినట్లు తెలుస్తున్నది.

ఫిబ్రవరిలో రు 42.7 కోట్ల మేరకు ఉత్పత్తిరేయాలని లక్ష్యంగా పెట్టుకోగా ఈ ఉత్పత్తి 50.5 కోట్ల మేరకు అయ్యే స్థితి జరిగింది.

ఫిబ్రవరిలో పనిరోజులు తక్కువ కావడం వల్ల ఈ ఉత్పత్తి పెరుగుదల గణనీయమైనదిగా పేర్కొనబడుతోంది.

బుద్ధదేవ్‌బోస్ మృతి

కలకత్తా మార్చి 18

ప్రముఖబెంగాలీ కవి నవలాకారుడు బుద్ధదేవ్‌బోస్ నేటి ఉదయం ఇక్కడ అనారోగ్యంతో మరణించారు.

మెదడులోని రక్తనాళాలు అబ్బుమూలంగా ఆయన మరణించారు. ఆయన వయసు 64 సం.

వర్తమాన బెంగాలీ సాహిత్య రంగంలో బుద్ధదేవ్‌బోస్ లాంటి విశాలదృష్టి గలవుడు మరొకరు లేరు. ఆయన నవలలు "అక్షయం మధుర అన్న అన్వేషణ ఉంది.

ఆయన్ను రాష్ట్రపతి బంగారు పతకంతో సత్కరించారు. ఆయన నవలపై పెట్టిన కేసుపై ఆయనకు కింది కోర్టులో శిక్ష కూడా విధించారు. అయితే హైకోర్టు ఆ శిక్షను ఇటీవలే కొట్టివేసింది.

సంబహ్మణ్యం స్వదేశం రాక

న్యూఢిల్లీ, మార్చి 18

కీన్యాలో దారుణ నష్టాలకు గురి పారిశ్రామికాభివృద్ధిశాఖామంత్రి సుబ్రహ్మణ్యం నేడు తిరిగి వచ్చారు.

పేరుభొట్లపాలెం కేసు విచారణ వాయిదా

హైదరాబాదు మార్చి 18

పేరుభొట్లపాలెం డీనేకట్ అంశకోణం విషయమై ఏర్పడిన ఏకవ్యక్తి దర్యాప్తు కమిషన్ నేడు పి. డబ్ల్యు. డి. శాఖ కార్యదర్శి శ్రీ గంగోపాధ్యాయను విచారించడాన్ని పోస్టుపోనాటికి వాయిదా వేసింది.

కోర్టులో దాఖలుచేసిన ఎఫిడవిట్‌కు న్యాయవాదులకు వ్యవధి ఇవ్వడానికి కేసును వాయిదా చేశారు.

అవసరమైతే పి. డబ్ల్యు. డి. పెద్దలకు తనకు వ్యతిరేకంగా చేసిన ఆరోపణలను పి. డబ్ల్యు. డి. జాయింట్ సెక్రటరీ శ్రీ పి. డి. కురేషీ తాను దాఖలుచేసిన అఫిడవిట్‌లో ఖండించారు.

కొందర్లనిలవడానికి చీఫ్‌ఇంజినీరుకు అనుమతి ఇవ్వడం ద్వారా పైథాన్ మళ్ళించడం ఈ విషయం తనకు తెలియకుండాచేయడానికి ఉద్దేశించి చేసిన పని అని పి. కురేషీ చేసిన ఆరోపణకు ఎటువంటి ఆస్కారమూ లేదని శ్రీ కురేషీ అన్నారు.

తాను పబ్లిక్ వర్క్స్ శాఖలో జాయింట్ సెక్రటరిగా 1971 నుండి జులై 27 వరకు పనిచేసి వున్నానని రామగోపాల్‌రెడ్డి అండ్ కంపెనీ కాంట్రాక్టుముగించవుత్తమ్ అంతకు మూడు రోజులముందే జరిగిందని ఆయన చెప్పారు.

కాబట్టి నేను ఈ కాంట్రాక్టు రద్దు వ్యవహారం ప్రధాన వివరాలతప్ప మిగతా విషయాలు నాకు తెలియవు అని ఆయన అన్నారు.

ధరల పెరుగుదల ప్రస్తావనలేని బడ్జెట్

కమ్యూనిస్టు నాయకుల విమర్శ

హైదరాబాద్ మార్చి 18

నిండి గింజలు ఎరువుల ధరల పెరుగుదల భూసంస్కరణల అమలువంటి మౌలిక సమస్యలను ఈ బడ్జెటు పరిష్కరించక పోవడం శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ వ్యాఖ్యానించారు.

బడ్జెట్ కూడికలలో మార్పుతప్ప మౌలిక దృక్పథంలో మార్పులేదని ఆయన అన్నారు.

శ్రీ వై. వి. కృష్ణారావు

నిత్యావసర ధరల పెరుగుదలవల్ల ప్రజలు పడుతున్న బాధల విషయమై యీ ప్రసంగంలో ప్రస్తావనలేదు అని శాసనమండలిలో కమ్యూనిస్టు పక్షనాయకుడు శ్రీ వై. వి. కృష్ణారావు వ్యాఖ్యానించారు.

ఎరువుల డీలర్ కొరతవల్ల విద్యుత్ సరఫరా వైఫల్యంవల్ల రైతులు అనేక బాధలకు గురయ్యారు. ఆ ప్రస్తావనలేదు. పట్టణాభివృద్ధి కేంద్రసహాయంఎంత ఉండేదీ పెట్టలేదని లేదని ఆయన అన్నారు.

శ్రీ పి. వి. కె. కె. రావు

176 ప్రకటనలే కాని కేటాయింపులు మాత్రంలేవు మాటలకు చేతలకు పొంతన లేదు పేదలపైన పన్ను భారం అని శ్రీ పంకా సత్యనారాయణ(ఆ) పేర్కొన్నారు.

శ్రీమతి ఈశ్వరీబాయి

ఈ బడ్జెట్ ప్రజలకు ఉపయోగపడేదిగా లేదు అని శ్రీమతి ఈశ్వరీబాయి (సిపిఐ) అన్నారు.

మధ్యతరగతి పేదిపాయదల కొత్త పన్నులు, దుర్వినియోగం అభివృద్ధికి ఆటంకం హెచ్చు కేటాయింపు ఉంచడం జరిగిందని శ్రీ పాలెల్లి (కాం) అన్నారు.

కృష్ణాజిల్లాలో విజయవాడలో తరువాత కూడ శ్రీశైలం కుడికాలువ ప్రాజెక్టులు పూర్తిగా పోవడం లోపించినవి శ్రీ ఆకుల వెంకటరెడ్డి (ఇండి) అన్నారు.

శ్రీ బి. వి. వి. సత్యనారాయణ

ధరల పెరుగుదలను అరికట్టడం ఎలాంటి సూచనలు లేవని శ్రీ జి. బసవపున్నయ్య (మార్క్సిస్టు పార్టీ) అన్నారు.

రాష్ట్రంలో ధరల పెరుగుదలకు ప్రధాన కారణం తగిన స్థితిలో తప్పించుకొని ప్రభుత్వం పోలీసు శ్రీ పి. రామచంద్రారెడ్డి (యస్. డి. యస్. పి) పేర్కొన్నారు.

కొనుగోలుదారులు అధికధర అర్థిక సంక్షోభానికి దారితీస్తుందని యస్. పి. రెడ్డి (ప్రజాతంత్ర) అన్నారు.

ధరల పెరుగుదల, ఆదాయాలు వల్ల మధ్యతరగతి ప్రజల జీవితం మరుగునపడిందని శ్రీ సింగరాజు రామకృష్ణ (టిడబ్ల్యు) అన్నారు.

శ్రీ పంకా

ఈ విషయంలో ప్రభుత్వం పేలవమైన పాత్ర వహించిందని శ్రీ పి. రామచంద్రారెడ్డి (యస్. డి. యస్. పి) పేర్కొన్నారు.

ధరల పెరుగుదల, ఆదాయాలు వల్ల మధ్యతరగతి ప్రజల జీవితం మరుగునపడిందని శ్రీ సింగరాజు రామకృష్ణ (టిడబ్ల్యు) అన్నారు.

పాట్నాలో కాల్పులు ఒకనిమృతి : కర్ఫ్యూ

విద్యార్థుల దిగ్బంధనంలో బీహారు శాసనసభ సమావేశం

పాట్నా మార్చి 18

బీహారు శాసన సభను విద్యార్థులు, ప్రజలు ఘెరావ్ చేసిన సందర్భంగా నేడిక్కడ పోలీసులు జరిపిన కాల్పులలో ఒక వ్యక్తి మృతిచెందాడు

నగరంలో వలుదోట్ల కాల్పులుజరిగాయి నగరంలోని వీధులలో ప్రజా సమూహాలను చెదరగొట్టడానికి సైన్యం దిగింది.

నేటి మధ్యాహ్నం 4 గంటలకు సైన్యం వీధులలోకి వచ్చింది

కర్ఫ్యూ

పాట్నానగరంలో నేటి సాయంత్రం నుండి ఉదయంవరకు కర్ఫ్యూ విధించారు

విద్యార్థుల దిగ్బంధనంలో బీహార్ అసెంబ్లీ సమావేశం

అధిక ధరలపట్లఆగ్రహావేశాలనువ్యక్తం చేస్తూ వేలాది విద్యార్థులు, యువకులు చుట్టుముట్టి వుండగా బీహార్ శాసనసభ బడ్జెట్ సమావేశం నేడుప్రారంభ ఇక్కడ ప్రారంభమైంది

స్పీకర్ శ్రీ హరినాథ్‌మిశ్రా సభ్యులకు స్వాగతం చెప్పి, గవర్నర్‌కు స్వాగతం చెప్పేందుకు వీలుగా సభను వాయిదా వేశారు.

సమావేశం ప్రారంభానికి 3 గంటల ముందుగానే హాలులోకి వచ్చిన కాంగ్రెస్ సభ్యులు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు విద్యార్థుల ఘెరావ్ నుంచి తప్పించుకునేందుకు వీలు ముందుగా వచ్చారు

నేటి సమావేశాన్ని ప్రతిపక్ష పార్టీలన్నీ బహిష్కరించాయి

రాష్ట్ర గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారే శాసనసభలోనికి ప్రవేశించి అభయ సభల సభ్యులనుద్దేశించి ప్రసంగాన్ని ప్రారంభించారు

ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం

మధుబనినుంచి బీహార్ శాసనసభకు ఎన్నికైన అబ్దుల్ గఫూర్ నేడు శాసన సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు

శాసనసభలో గౌరవ స్పీకర్ ఛాంబర్‌లో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు

పోలీసు లారీచార్జి వాష్పవాయువు ప్రయోగం

బీహార్ సచివాలయం ఎదుట ద్వారం

(మిగతా 3 వ పేజీలో)

ప్రఖ్యాత ఫిల్మునటి విజయశ్రీ మృతి

మద్రాసు, మార్చి 18

దక్షిణాదిలో ప్రఖ్యాత ఫిల్మునటి మరణించిన విజయశ్రీ గతరాత్రి మరణించింది

ఆత్మహత్యకై విషం తీసుకొన్నట్లు అనుమానంతో హాస్పిటల్‌కు తీసుకొని వెళ్ళగా దారిలో మరణించింది.

ఆమె వయసు 21 సంవత్సరాలు. అనేక మళయాళం, తమిళం, తెలుగు చిత్రాలలో ఆమె నటించింది.

స్వరణ్ సింగ్ అర్జీర్స్ పయనం

కైరో, మార్చి 18

అధ్యక్షుడు సాదాత్ తన్పుడ అనితర అనంతరం విదేశాంగశాఖ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు అల్జీర్స్‌కు బయలుదేరి వెళ్ళారు.

రేపు అల్జీర్స్‌లో జరిగే అలీన దేశాల సమావేశంలో శ్రీ స్వరణ్‌సింగ్ పాల్గొంటారు.

తిరుపతి లడ్డు ధర తగ్గింపుకు విజ్ఞప్తి

తిరుపతి, మార్చి 18

బీహార్ మాజీ గవర్నరు, తిరుమల తిరుపతి రక్షణ సంఘం అధ్యక్షులు అయిన శ్రీ అప్పలకొండ కనకయ్య అయ్యంగారు తిరుపతి లడ్డు ధరను యింతకుముందు ధర అయిన రు. 1.5 తగ్గించాలని విజ్ఞప్తి చేశారు

బొంబాయి హైస్ట్రక్చర్ 3వపారలో నూనెలభ్యం

రాజ్యసభలో శ్రీ బారువా వెలడి

న్యూఢిల్లీ మార్చి 18

బొంబాయి సముద్రతీరంలోని హైస్ట్రక్చర్ మూడవ పొరలో నూనె కనబడినట్లు నేడు రాజ్యసభలో పెట్రోలియం మంత్రి శ్రీ డి. కె. బరువా చెప్పారు

మూడవ పొరలో అనుకున్న దానికంటే తక్కువ లోతులోనే నూనె కనబడినట్లు, నూనె అభివృద్ధి అనేది అదృష్టానికి సంబంధించిన అంశమనీ మనకు ఆ అదృష్టం కలుగుతుందని ఆశిస్తున్నట్లు బాబూరాయ్ ఛినాయ్ ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు

అక్కడ అభివృద్ధి నూనె చాలా బాగుందనీ యింతవరకు అందిన వివేచనలు అనుకూలంగానే వున్నాయనీ చెప్పారు

శ్రీ వి. డి. దేశాంగే తదితర సభ్యులు బారువాకు అభినందనలు తెలిపారు బారువా వారికి సమాధానంగా, శాస్త్రజ్ఞులకు సాగర్ సమ్రాట్‌ను సందర్శించలేదని చెప్పారు

బొంబాయి హైస్ట్రక్చర్‌లో పెట్రోలు నూనె దాని 2000 మీటర్ల లోతు త్రవ్వుతుండగానే, వారికి నున్నవూయిల్ మూడవపొర కనబడిందనీ అక్కడకూడా నూనె కలదని పెట్రోలియం మంత్రిత్వశాఖ ప్రతినిధి పత్రికల వారితో చెప్పారు

962 మీటర్ల లోతు త్రవ్వగానే మొదటి సారి నూనె పడిందనీ తర్వాత 1400 మీటర్ల లోతున, ఆపైన 1800 మీటర్ల లోతున త్రవ్వకం సాగిందనీ నూనె అభివృద్ధి నట్లు చెప్పారు త్రవ్వకం పనిముందు నిర్ణయించబడిన మేరకు 2000 మీటర్లు మాత్రం పూర్తి చెయ్యబడుతుందని అన్నారు

హైడ్రోజినేషన్ పద్ధతి ద్వారా బొగ్గు నుండి డీజిలు కాలిస్టు రసాయనిక ప్రక్రియ నూనెను అభివృద్ధి పరచేందుకు ఉత్తర అస్సాంలోని బొగ్గులో సెంట్రల్ ఫ్యూయల్ ఇన్‌స్టిట్యూట్ (జి. యస్. ఆర్. ఓ) మౌలిక పరిశోధనలు కొనసాగిస్తున్నట్లు

(మిగతా 3 వ పేజీలో)

శ్రీ ఆనందనామ సంవత్సర తెలుగు ఉగాదికి

కోప్ ఫాబ్రిక్స్ శుభాకాంక్షలు!

చేనేత వస్త్రాలపై రిబేటు అమ్మకంపై

10% ప్రత్యేక రిబేటు

ప్రభుత్వము వారిచే అనుమతింపబడినది మార్చి 19 వ తేదీనుండి 23 వ తేదీ వరకు 5 రోజులు మాత్రమే మా అన్ని విక్రయశాలల్లోను, అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘాల విక్రయ శాలల్లోనూ యీ రిబేటు యివ్వబడును

(సం) జి. సూర్యం, మేనేజింగ్ డైరెక్టర్

ఆంధ్ర చేనేత సహకారసంఘం లిమిటెడ్ విజయవాడ

విశాలాంధ్ర

1974 మార్చి 19 మంగళవారం

గోధుమ టోకువ్యాపారం

ముఖ్యమంత్రుల సమావేశంలో జరిగిన చర్చలలో రెండు ప్రమాదకర ధోరణులు బాహాటంగా వ్యక్తమయ్యాయి. రానున్న రబీ కాలంలో గోధుమ టోకు వ్యాపారానికి స్వస్తి చెప్పాలని కొంతమంది ముఖ్యమంత్రులు వాదించగా, మరికొంతమంది గోధుమ నియంత్రణ ధరలు సంబంధించి వ్యవసాయ ధరల కమిషన్ సిఫారసులకన్నా ధరలు పెంచాలని కోరారు. మొత్తం సమస్యను చివరకు కేంద్రానికి వదిలివేస్తున్నట్లుగా వ్యవసాయశాఖ మంత్రి ఫకరుద్దీన్ తెలిపారు.

కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల కమిటీ అసమగ్రంగా చర్చ జరిపినట్లు కొద్దిరోజులలో తమ నిర్ణయం తెలుపనున్నట్లు తెలుస్తున్నది.

ఆహార విధానంలో గత రెండు నెలలుగా ప్రభుత్వం, హోర్డర్లు, మధ్య దళారులకు లొంగిపోతూ ఒకటి తరువాత మరొకటి తిరోగమన చర్యలు తీసుకుంటున్నది. ముతక ధాన్యాల రవాణాపై అమలులోఉన్న అన్ని ఆంక్షలను రద్దుచేశారు. అంతకుముందు బియ్యం టోకు వ్యాపారం వ్యాధీనం చేసుకోవటంలో విఫలమయింది. ఆహార ధాన్యాల సేకరణ లక్ష్యాలను ఆచరణకు మధ్య అగాధం పూడ్చలేనంతగా ఉన్నది. ప్రభుత్వ పంపిణీవ్యవస్థ పూర్తిగా విఫలమయి, దొంగ వ్యాపారస్తులు, అధిక లాభాపేక్షాపరుల విపరీతాలకు ప్రజలను వదలివేయటం జరిగింది

ఇది ఇలాఉండగా ప్రస్తుతం రాబీ కాలంలో గోధుమ క్వింటాల్ ధర రూ. 76 నుండి రు 96 పెంచవలసిందిగా ఇప్పటికే వ్యవసాయ ధరల కమిషన్ కోరి ఉంది వారం రోజుల క్రితం సమావేశమయిన జాతీయ ఆహార సలహా కౌన్సిల్ ఇప్పుడు, సేకరణ ధర విడుదల ధర 10 శాతం పెంచాలనే సూచనపై సుముఖంగా ఉన్నట్టు వార్తలు గతంలోనే వచ్చాయి.

ఏటన్నిటి విషయ ఫలితాలు ఎలా ఉంటాయో ఊహించేందుకే భయానకంగా ఉంటున్నాయి

గతంలో అనుకున్నట్టు ఆహారధాన్యాల మొత్తం ఉత్పత్తి 11 కోట్ల 50 లక్షల టన్నులు ఉండదని ఏ విధంగా అంచనా వేసినా 10 కోట్ల 7 లక్షలకు మించి ఉండదని పరిశీలకులు అంటున్నారు. దేశ జనాభా సంవత్సరానికి 2.5 శాతం పెరుగుదల ఉండగా ఈ సంవత్సరం ఉత్పత్తి 1970-71 స్థాయిలో ఉండటమంటే ఘనం ఎదురోస్తున్న ఆధారధాన్యాలలోరతను ఊహించవచ్చు. ప్రజలను పంపిణీవ్యవస్థ లేకపోయినట్లయితే ప్రజలలో తిండి గింజల్కై హాహాకారాలు మిన్నుముట్టే ప్రమాదం ఉంది ఇప్పటికే అనేక రాష్ట్రాలలో ఉపద్రవిల్లిన ఘటనలే దీనికి సాక్ష్యం సేకరణ ధరలే పెంచితే చౌక డిపోలద్వారా అమ్మే గోధుమ సబ్సిడీ ధరలను నా పెంచాలి లేదా సబ్సిడీనైనా పెంచాలి సబ్సిడీ పెంచటమంటే లోటు ఆర్థిక విధానానికి దారితీయటమే, ఆహార రంగంలో ప్రభుత్వం అవలంబిస్తున్న తిరోగమన సంధా పట్ల చివరకు ప్రణాళిక సంఘంలో సైతం ప్రాతికూల్యత వ్యక్తమవుతున్నట్టు తెలుస్తున్నది ప్రభుత్వం తీసుకుంటున్న అనేక నిర్ణయాలు ముఖ్యంగా ముతక ధాన్యాల రవాణాపై ఆంక్షలను రద్దుచేస్తూ తీసుకున్న నిర్ణయం ప్రణాళికా సంఘానికి తెలియదు

ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని జాతీయం చేయటం ప్రభుత్వ పంపిణీ వ్యవస్థద్వారా వ్యవసాయదారులకు అవసరమయిన ఎరువులు, ఆయిల్ వగైరా అందించటం ద్వారానే తీరవున్న గందరగోళం, అస్తవ్యస్త విధానాలవల్ల ఏర్పడిన అసంతృప్తి నుండి బయటపడగలం

ఫుడ్ కార్పొరేషన్ సరఫరాలు తగ్గుదల

శ్రీశైలం ప్రాజెక్టు ఏరియా జనాభా మర్కర పరిస్థితి

శ్రీశైలం (ప్రాజెక్టు), మార్చి 17

మొత్తం 4,500 జనాభా (ప్రతిరోజు జనాభా 3,000, నీళ్ళపల్లి వద్ద జనాభా 1500) గల శ్రీశైలం ప్రాజెక్టు లెఫ్ట్ కాలువకి ఫుడ్ కార్పొరేషన్ నుండి వచ్చే ఆహారధాన్యాల సరఫరా నెలలకు తగ్గిపోతున్నది.

గత రెండు మూడు సంవత్సరాలనుండి ఫుడ్ కార్పొరేషన్‌నుండి వచ్చే బియ్యాలు పైప్రదేశ ప్రజలకు తెప్పించటానికే సరిపోతున్నాయంటూ స్థానికవాసులు తెలియజేస్తున్నారు. కాని రాయలసీమ ఫుడ్ కార్పొరేషన్‌వారి సమాధానం తగ్గిపోయిన పైప్రదేశ ప్రజానీకపు అవసరాలకు తగినట్లుగా సరఫరాను పెంచుతామని వారు చెప్పినట్లు తెలుస్తున్నది.

కనుక ప్రతినెలా కనీసం 300 కింటాళ్ళు సరఫరా అయ్యేవి, 150 క్వింటాళ్ళు వస్తున్నాయి, 60 క్వింటాళ్ళు గోధుమపిండి 80 క్వింటాళ్ళు తొమ్మిది. 20 క్వింటాళ్ళు పప్పులు. క్వింటాళ్ళు పైదా. 5 క్వింటాళ్ళు నూనె. 10 బ్యారళ్ళ కిరోసిన్, 10 బ్యారళ్ళ వేయబడగలదనే ఈ కాలనీకి సమీపంలోనే పరవాడిసిలా ఫుడ్ కార్పొరేషన్ గోడౌన్‌నుండి సరఫరాచేసేలా ఏర్పాటుచేయాలని, తద్వారా కాస్త కుటుంబాలకు తగినంత సరఫరా అవుతుందని శ్రీశైలం ప్రాజెక్టు ఎంప్లాయీస్ అండ్ మజ్దూర్ యూనియన్, శ్రీశైలం ప్రాజెక్టు ఏరియా కమ్యూనిస్టు కమిటీ కోరుతున్నది.

స్త్రీ, శిశు సంక్షేమ పథకాలు

నెల్లూరు సభలో మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి ఉద్బోధ

నెల్లూరు, మార్చి 17

సామాజిక శ్రేయస్సు సంక్షేమాలకై ప్రభుత్వం యిచ్చే సహాయాన్ని తగినరీతిగా వినియోగించాలని సమకాలము గుర్తించి స్వతంత్రభారతంలోని గ్రామాలలో వాటిని సక్రమంగా అమలుజరిపి మెప్పుపొందాలని శ్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి ఎం లక్ష్మీదేవి అన్నారు

నెల్లూరుజిల్లా పరిషత్ మీటింగ్ హాలులో కలెక్టరు శ్రీ ఓబయ్య అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ ఆమె అలా అన్నారు

కలెక్టరు శ్రీ ఓబయ్య మాట్లాడుతూ జిల్లా పరిషత్‌లోని యీ శాఖకు చెందిన రు 3 లక్షలు విరుపయోగం చేశారని ఇకముందు విషయాలు గమనించవలసిందని చెప్పారు.

శ్రీమతి రేణుక దేవయంతి స్త్రీల పాలిటెక్నిక్ కాలేజీని నెల్లూరులోని, రిజర్వ్ హోంలోని పిల్లలకు గ్రాండ్లు పెంచాలని కోరారు.

యూనియన్ బ్యాంకు సహాయం

నిరాశ్రయులైన శ్రీలంక 9 మందికి ఒక్కొక్కరికి రు. 125 వస్త్రాలు కొనుక్కోవటానికి యూనియన్ బ్యాంకువారు రు. 875 యివ్వడానికి అంగీకరించినందున యూనియన్ బ్యాంకు తరపున రు 500 చొప్పున మరియాదు కళాశాల మంత్రి తరిని పెట్టారు.

లయన్స్ క్లబ్ సభ

ఈ మధ్యనే నూతనంగా స్థాపితమైన డిప్యూటీ గవర్నర్ రాజశేఖరరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. నెల్లూరు అయిన్స్ క్లబ్ వారు ఈనెల 5వ తేదీన శ్రీ యల్ డి. నాయుడు అధ్యక్షతన సభ జరిపారు. శ్రీ యస్ తమ్మారెడ్డి కార్యదర్శి రిపోర్టు విన్పించారు

శ్రీ ఎ. శ్రీనివాసులు తమకిచ్చిన మాట్లాడిన తర్వాత శ్రీ మదుసూదన్ రావు అనిత రీతిగా కృతజ్ఞత తెలిపారు. శ్రీ ఎం నుల్లి రామయ్య వందనసమర్పణ చేశారు. (వి వి.)

ఆదిలాబాదుజిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం

ఆదిలాబాదు, మార్చి 18

ఆదిలాబాదు జిల్లాలో యిప్పటికి 4379 వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం చేర్పించబడింది

ఇందులో 1750 ఆదివాసీ రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ కొండపల్లి గోపాలరావు వ్యక్తుల సందర్శనం చేర్పించడంజరిగింది ఈ జిల్లా కోటా సదివేశ మిగిలా సభ్యత్వం చేర్పించబడానికి కృషిచేయనుగా జరుగుతున్నది.

కుటుంబ నియంత్రణపై శిక్షణ

నెల్లూరు మార్చి 17

నెల్లూరు జిల్లా కుటుంబనియంత్రణ సంస్థ ఆధ్వర్యాన జిల్లాలో పని చేస్తున్న శ్రీ శిశు సంక్షేమ శాఖకు చెందిన ఎస్.ఎన్.ఎం అధికారులకు ఆదివారం కుటుంబ నియంత్రణపై శిక్షణ యివ్వబడింది

(శ్రీమతి సిహెచ్ జానకీదేవి (జిల్లా స్త్రీ సంక్షేమ శాఖాధికారిణి) అధ్యక్షత వహించారు

(శ్రీయుతులు కడిమి సూర్యనారాయణ (సోషల్ వర్క్ విద్య సహాయాధికారి) డి సుబ్బు (జిల్లా విస్తరణ విద్యాధికారి) యస్ శ్రీనివాసమూర్తి (జిల్లా ఆరోగ్య విద్యాధికారి) తుమారి ఎ మాదేవమ్మ జిల్లా విస్తరణ విద్యాధికారిణి) కుటుంబ నియంత్రణకు సంబంధించిన వివిధ అంశాలు వర్ణించి ఆ కార్యక్రమ ప్రాప్తికి తోడ్పడ వలసిందిగా కోరారు

(శ్రీమతి ఎ కాంతమ్మ విస్తరణాధికారిణి అధ్యక్షురాలు) తమకు సహకరించిన గానిపాటు

అన్వర్ సాదత్ స్వరణ్ సింగ్ చర్చలు

పశ్చిమాసియా, ఉపఖండ సమస్యలపై

కైరో, మార్చి 17

కైరోలో అధ్యక్షులు అన్వర్ సాదత్, స్వరణ్ సింగ్ మధ్య జరిగిన చర్చలు పశ్చిమాసియా, ఉపఖండ సమస్యలపై కేంద్రీకరించబడినట్లు తెలుస్తున్నది.

పశ్చిమాసియా, భారత ఉపఖండం, అంతర్జాతీయ పరిస్థితులపై సమగ్ర ఒక గంటసేపు జరిగినట్లు అధికారులు విలేకరులకు తెలియజేశారు.

అంతకుముందు, స్వరణ్‌సింగ్ ఈజిప్టు విదేశాంగమంత్రి ఇస్మాయిల్ ఫహ్మీతో అరేబియా దేశాల విదేశాంగమంత్రుల సమావేశంపై 1. నిమిషంపాటు చర్చలు జరిపారు. స్వరణ్‌సింగ్ అరేబియా దేశాల విదేశాంగమంత్రుల సమావేశంలోపాల్గొనేందుకై అల్జీర్సు వెళుతూ యిక్కడ ఆగారు.

పశ్చిమాసియాలో జరుగుతున్న పరిణామాలపై అన్వర్ సాదత్ ప్రత్యేక సమావేశంపై కూడా చాలు చర్చలు జరిపారు. వారు స్వరణ్‌సింగ్‌కు విందు యిచ్చారు.

స్వరణ్‌సింగ్ సోమవారం (రేపు) పారిస్ మీదుగా అల్జీర్సు వెళతారు.

అల్జీర్సు సమావేశంలో పశ్చిమాసియా పరిస్థితిపై, వర్తమాన ప్రపంచ ఆర్థిక పరిస్థితి, ద్రవ్యోల్బణ సమస్యలు మొదలగు విషయాలు చర్చకు వస్తాయని తెలుస్తున్నది. ఇరువురు నాయకులు ఇరువురి దేశాల మధ్య పెరుగుదలపై సమీక్ష జరుగుతుందని బాగా నమ్మకాలు వ్యక్తం చేశారు అని స్వరణ్ సింగ్ తెలియజేశారు ఇంతకన్నా యేమీ చెప్పారు

ప్రధానోల్బణం అంతర్జాతీయ ద్రవ్య విధానంలో ఆస్తవ్యస్త పరిస్థితి, పరుగుల ధరల పెరుగుదల వగైరా సమస్యల విషయంలో అరిగి దేశాలు నిశ్చితమైన పాత్రను నిర్వహిస్తాయని అయిన చెప్పారు.

ఏప్రిల్ మొదటివారంలో జరగనున్న కామన్ మార్కెట్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో పై అంశాలపై చర్చించబడుతున్న దృష్ట్యా యీ తరుణంలో అరేబియా దేశాల సమావేశం కావడం సందర్భపరమైనదిగా అన్నారు

ఇజ్రాయిల్ వాయువ్య సినాయ్ అక్రమిత ప్రాంతాన్ని గత అక్టోబరులో జరిగిన అరబ్-ఇజ్రాయిల్ యుద్ధం తర్వాతి యలా చేసిందని అయిన చెప్పారు.

ఇజ్రాయిల్ ఆక్రమించిన అరబ్ భూభాగాలను ఖాళీ చేయాలని పాలస్తీనా ప్రజల పట్ల న్యాయం చేయాలని పరిష్కరించకపోతే పరిస్థితి ఆందోళనకరంగానే వుంటుందని అన్నారు.

సక్రమంగా లేని విద్యుత్ సరఫరా; ఎండిపోతున్న పైర్లు

దేవరకొండ తాలూకాలో

దేవరకొండ, మార్చి 18

దేవరకొండ తాలూకాలో విద్యుచ్ఛక్తి సరఫరా సరిగా లేకపోవడం వలన ఎండిపోయిన పైర్లు కాలం అంతా ఎండిపోతూ వస్తున్నాయి

వ్యవసాయానికి వాడుకోవలసిన విద్యుచ్ఛక్తి సక్రమంగా సరఫరా లేకపోవడం వలన అనేక గ్రామాలలో మోటార్లు కాలిపోతున్నాయి, ఎంతో పెట్టుబడి పెట్టి కాయకష్టం, చేసి పెట్టిన పైర్లు ఎండిపోతున్నాయి దీనివల్ల తాగునీటికి కరువు తలెత్తటమేగాక గత నాలుగు సంవత్సరాలుగా పేదలకిచ్చిన రెవెన్యూ తక్కావీ బకాయిలు సహకార సంఘం రూపేణా యిచ్చిన బ్యాంకులు వసూలయితే సమితి యిచ్చిన సబ్సిడీ విరుద్ధంగా వసూళ్ళకు ప్రయత్నం చూస్తున్నారని ఈ సంవత్సరం ఇంకో అంతో వర్షంలేక వ్యవసాయపనుల్లో నీరు పుండడంవలన రైతు ఎంతో ఆశతో అప్పులు చేసి వ్యవసాయపనులు నిర్వహిస్తున్నా విద్యుచ్ఛక్తి సరఫరా సక్రమంగా లేనందు వల్ల మోటార్లు తగులబడిపోతున్నాయి పరిస్థితి ఎండిపోయి రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు

పైగా మినిమమ్‌చార్జీని రద్దు చేసి అదులు ఎత్తి హార్సుపవరుకు రు 50 నుండి రు 60 వరకు పెంచారు

ప్రతి యూనిట్‌కు అదనంగా వాడిన దానికి నాలు పైసలు యివ్వే రకటను ప్రభుత్వం రద్దు చేసింది.

మీటరు తగులబడితే రు 125 నుండి రు 180 వరకు వసూలు చేస్తున్నారు.

పేదకోరు కనీసం అయితా యాంకరు పెట్టాలిగో రైతులు డీలరు అయితా, కిరోసిన్ అయితా దొరకక బ్లాక్ మార్కెట్‌లో తీసుకురాలేక నానా యిబ్బందికి గురవుతున్నారు.

దేవరకొండ తాలూకాలో రెండు సబ్‌స్టేషన్ల ద్వారా విద్యుచ్ఛక్తి సప్లయి అవుతున్నది. కొండమల్లేపల్లి సబ్‌స్టేషన్ నుండి కిరోసాలకు విద్యుచ్ఛక్తి సప్లయి లేకపోవడం వల్ల పొలాలు ఆరిపోయి రైతాంగం దాదాపు ఆందోళన పడ్డారు. ఇబ్రహీం పట్టణం సబ్‌స్టేషన్ నుండి కొండమంచి వల్లకుంట ఏ మార్గం బాగులేదు కనస్సగూడెం ప్రాంతంలో వందలాది మోటార్లు క్రిందమన్న పరిస్థితి ఎండిపోతున్నాయి ఒకవైపున ఎరువులు దొరకక బ్లాక్‌మార్కెట్‌లో రు200 ఒక బస్తా యూరియా చొప్పున అరేది చేసి పొలాలలో వాడడం ఎడ్లుపుట్టి సప్లయి లేకపోవడంవల్ల రైతాంగం దాదాపు ఆందోళన చెందుతున్నారు

కనుక ప్రభుత్వం వెంటనే విద్యుచ్ఛక్తి అధికారులు సైరుబు ఎండిపోకుండ కనీసం ఏప్రిల్ 15 వ తేదీ వరకైనా విద్యుచ్ఛక్తి సప్లయి సక్రమంగా చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వ్యవసాయ కార్మికుల విజయం

సూర్యాపేట నగర్, మార్చి 18

సూర్యాపేట నగర్ జిల్లా కల్లు కుర్రి తాలూకా రాందుగ్గాల గ్రామంలో వ్యవసాయ కార్మికులు ఎమ్మెచేసి తమ వేతనాలలో కొద్ది పాటి హెచ్చింపును సాధించుకున్నారు

ఇక్కడి వ్యవసాయ కార్మికుల పరిస్థితి మరీ అధ్వాన్నంగావుంది ఇంతవరకు వ్యవసాయకూలీకి నెలకు పనుంచెడువుల్లు మరియు పండెడు పల్లలు ఉన్నప్పటికీ అవి తూచెడు పనులు యివ్వటానికి అంగీకరించారు ఇంకా విపరీతాలు సమయాల్లో రు 600 వడ్డీ లేకుండా యివ్వటానికి అంగీకరించారు. సమ్మె ఉధృతమైనప్పుడు అనంతరం కార్మికులు ఎర్రజెండా ఎగిరేసి పరిస్థితి జరిపారు

జిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యుల ఎన్నిక

కరీంనగర్ రెవిన్యూ డివిజన్‌నుండి

కరీంనగర్, మార్చి 17

కరీంనగరంజిల్లా గ్రంథాలయసంస్థ కమిటీకి కరీంనగరు రెవిన్యూ డివిజనునుండి ప్రజాప్రతినిధులు గ్రంథాలయాల ప్రతినిధులుగా శ్రీయుతులు యం. గోవర్ధనరెడ్డి ఇ రాజిరెడ్డి ఎన్నికైనారు జిల్లా గ్రంథాలయసంస్థ కార్యదర్శి శ్రీ కొర్రిపర్స నాగేశ్వరరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు

ఈ సందర్భములో శ్రీ నాగేశ్వరరావు సభ్యులను అభినందిస్తూ కరీంనగర్ రెవిన్యూ డివిజనులో అలా శాఖా గ్రంథాలయం అయుము యినిగానుండ మూడు శాఖాగ్రంథాలయాలు పిల్లల శ్రీ గ్రంథాలయం పందొమ్మిది గ్రంథాలయాలు అయాయి మున్నవి అవి ప్రభుత్వముచే గుర్తింపబడిన ప్రజాసేవా గ్రంథాలయాలు విశ్వహించబడుతున్నాయని తెలిపారు

చెంచుల కివ్వబడిన భూముల అయోమయ పరిస్థితి

అచ్చంపేట తాలూకాలో

అచ్చంపేట, మార్చి 18

మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట తాలూకాలో అభ్యాయిలో చెన్నంపల్లి ధాతాం, పద్మన్నపల్లె గ్రామాలలో 90మంది చెంచులకు సదా పట్టాలు శేటీలు యివ్వబడ్డాయి జరిగిందనీ అట్టిభూములనుకొలవబడలేదనీ వ్యాపారం చేయబడుతున్నాయనీ కాలేదనీ అమ్ముకుంటున్నప్పటికీ చెంచులవద్ద పట్టాలే శిస్తు వసూలు చేస్తూ రికార్డులలో మాత్రం దాఖలా లేకుండా చేస్తున్నారనీ ఈ నెల 10 వ జిల్లా కలెక్టరుకు తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ యం కుటుంబ నిలక్ష్మి వగైరా మనవ్వ కలుసుకొని వివరించారు

ఇంకా హరిజన వడ్డెర ఎరుకల లంబాడీ కుటుంబాలు తాలూకాలం నుండి శిస్తు యిస్తూ సాగుచేసుకుంటున్న భూములకూడా ఎట్టాలు మంజూరు కాలేదని వాడు తెలిపారు.

గట్టు తుమ్మెన గ్రామ ఎంపాయితీ సర్వేనెం సమాధానాలు జరుపబడలేదని సంపాయితీ దుర్వినియోగం చేస్తున్నారనీ తుంగనను కొలగించవలసిందిగా ప్రజలు కోరినప్పటికీ ఎంపాయితీ అధికారి పట్టించ తీసుకోలేదని చెప్పారు

ఈ సమస్యలన్నిటిని పరిష్కరించవలసిందిగా కర్తవ్యం తీసుకుంటానని కలెక్టరు హామీ ఇచ్చారు.

జయ్యారం కమ్యూనిస్టుశాఖ జనరల్ బాడీ

జయ్యారం మార్చి 11

మహబూబాబాదు తాలూకా జయ్యారంలో యీనెల 8 వ తేదీన కమ్యూనిస్టుశాఖ సర్వ సభ్య సమావేశం జరిగింది శ్రీ శ్రీ విజయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు

శ్రీ ఏలిగి నర్సయ్య జిల్లా సమావేశంపై రిపోర్టు యిచ్చారు

తర్వాత బందరాయి భూములు పేదలకు ఎంచి పట్టాలు యివ్వవలసిందిగాను, ఇళ్ళ స్థలాలు వసూలు చేస్తుండగా కాలాపాడ్ అయిన శ్రీ పెద్ది నారాయణపై చేయి చేసు తున్న మాదిగ్రామ్ గూండా పై కార్యక్రమంపై తర్వ తీసుకోవలసిందిగాను తీర్మానించింది.

పోటీ రేడియో కేంద్రం విషయమై వాజ్‌పాయ్ ఖండన

గయ మార్చి 17

ఆకాశవాణికి పోటీగా దేశంలో అనవసరంగా పోటీ రేడియో కేంద్రాన్ని ప్రారంభిస్తుందని వచ్చిన వార్తలను ఆనందమ్ నాయకులు శ్రీ ఎ బి వాజ్‌పాయ్ నేడు విలేకరులకు తెలిపారు

అయితే అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ ఆకాశవాణిని తన ప్రచారానికి వినియోగించుకొంటే ఆనందమ్ వారికి అంతరాయం కల్గించడానికి పూనుకుంటుందని అన్నారు.

ఇ.ఎస్.ఐ. ఆస్పత్రిలో మందులు నాస్తి

మార్కాపురం, మార్చి 18

14 వందల మంది కి ఇ. యస్. ఐ. కార్డులున్న మార్కాపురం ఆసుపత్రిలో మందులు నూట అటుంచి దూది, డిస్టిల్డ్ వాటర్ కూడా లేని పరిస్థితి ఏర్పడటంవల్ల కార్మికులు అసు బాలా యిబ్బంది కలుగుతున్నది. ఎలుకల పరీక్షకులేని ఎక్స్-రే కార్మికులకు తీయవలసివస్తున్నది. వారికి సరిపడా పరికరాలు మందులు అందటం లేదు

కాపు ప్రభుత్వం వెంటనే మందులు సరఫరాచేయటమే కాకుండా కార్డులను రద్దుచేయాలని సీపీఐ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. రంగయ్య కోరుతున్నారు.

అహమ్మదాబాద్

(1 వ పేజీ తరువాయి)

కేసులు పెట్టిన వారి పక్షంలో కేసుల పరిస్థితిని బట్టి పరిశీలన జరుగుతుందనికూడా అయన తెలిపారు.

గవర్నరు శ్రీ కె. కె. విశ్వనాథన్ అధ్యక్షతన రాజభవన్‌లో జరిగిన సమావేశంలో రెపటి మండి విశ్వవిద్యాలయాలు, కళాశాలలను తెరచేందుకు అన్ని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు అంగీకరించారు.

విద్యార్థులను కళాశాలలను పాఠశాలలను హాస్టలు కావలసిందిగా విద్యార్థి సంస్థ నవ నిర్మాణ సమితి విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర పెడుగుదలకు వ్యతిరేకంగాను, చిమన్‌భాయి పటేల్ మంత్రివర్గంరాజీనామాకు, కానవసభ రద్దుకోసం జరిగిన ఆందోళనకు నవనిర్మాణ సమితే నాయకత్వం వహించిన విషయం పాఠకులకు విదితం.

ప్రభుత్వ ఉత్తరువుల మేరకు అరెస్టు చేయుబడిన జనసంఘ్. కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలువిడుగురిని నేడు విడుదలచేశారు. నేరాలు చేసినట్లు స్పష్టమైన ఆధారాలున్న వారిపై మినహా మిగిలిన వారందరిపైన కేసులు ఉపసంహరించారు

ఈ సందర్భంగానే పండితేటు నాయకుడు మొరార్జీదేశాయ్ పత్రికలవారితో మాట్లాడుతూ గాంధీ భద్రతల నిర్వహణలో ప్రభుత్వంలో సహకరించవలసిందిగా రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు

పరిస్థితిని అదుపులో పెట్టేందుకు కనీస బలాన్ని ఉపయోగించడం న్యాయబద్ధమేనని అలా జరుగకపోతే పౌర ప్రభుత్వం ఎదీ పని చెయ్యలేదని అయిన అన్నారు.

ఖమ్మంలో పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రం

జిల్లా విద్యార్థి ఫెడరేషన్ మహాసభ డిమాండ్

కొత్తగూడెం, మార్చి 18

ఖమ్మంలో పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాన్ని నెలకొల్పాలని, అన్ని కాలాలకా కేంద్రాల లోనూ డిగ్రీ తరగతులను నెలకొల్పాలని ఈనెల 16 వ తేదీన ఇక్కడ జరిగిన జిల్లా విద్యార్థి ఫెడరేషన్ మహాసభ డిమాండ్ చేసింది

యూనివర్సిటీలో యాజమాన్యంలో విద్యార్థుల ప్రాతినిధ్యం కల్పించాలని ప్రైవేట్ కళాశాలలో దోపిడిని రద్దు చేయాలని, స్థిర ప్రాథమికతగల విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టాలని, 18 సంవత్సరాలకే ఓటింగ్ హక్కును ఇవ్వాలని మహాసభ డిమాండ్ చేసింది

మహాసభకు అధ్యక్ష వర్గంగా టి రవి తుమాటి యస్ వెంకటేశ్వర్లు ఎ. శ్యామ్ కాదేరు సారధ్య సంఘానికి యస్ కె మౌలాలి, అప్పారావు సి లింగారావు, సైఫుద్ దిన్‌లను మహాసభ ఎన్నుకుంది

సింగరేణి కాలేజీ వర్కర్స్ యూనియన్ సహకారం కార్యదర్శి శ్రీ వి. రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రారంభించారు

అధ్యక్షత ప్రారంభం విద్యా విధానం ప్రాముఖ్యతను శ్రీ ఎ గురువరాదరావు శ్రీ టి. వి వివరించారు.

మహాసభకు జిల్లాలోని అన్ని తాలూకాల నుండి 145 మంది ప్రతినిధులు హాజరయ్యారు వీరిలో 13 మంది విద్యార్థినులు కూడా వున్నారు.

శ్రీ బాపిరెడ్డి వెంకటేశ్వరరావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. నివేదికపై తర్వాత 15 మంది పాల్గొన్నారు

శ్రీ బాపిరెడ్డి వెంకటేశ్వరరావు అధ్యక్షులుగా ఎ శ్యామ్ కాదేరి టి సైఫుద్దీన్ ఉపాధ్యక్షులుగా, శ్రీ పిల్లి వెంకటేశ్వర్లు కార్యదర్శిగా యం రామారావు పి లింగారావు సహాయ కార్యదర్శులుగా కోశాధికారిగా శ్రీ కె వాసేశ్వరరావు మరో 8 మందితో కార్యవర్గాన్ని మహాసభ ఎన్నుకుంది

పోర్చుగల్‌లో తిరుగుబాటుదార్ల అరెస్టు

లిస్బన్ మార్చి 17

ప్రభుత్వాన్ని కూల్చడానికి తిరుగుబాటు జరిపిన కొంతమంది సైన్యాధికారులను అరెస్టుచేశామని పోర్చుగీసు అధికార ప్రతినిధి నెడిక్కడ వెల్లడించారు

వారిని మిలిటరీ పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు

మఖూమ్ భవన్‌కు రు. 200 విరాళం

విశాఖపట్నం మార్చి 18

విశాఖపట్నంజిల్లా చింతపల్లి సమితి ఏరియా గిరిజనసంఘ ఉపాధ్యక్షులు శ్రీ వన సిరి కృష్ణారావు, నుద్దూమ్ భవన నిధికి రు. 200 పంపారు (పిటి)

ఇంధనం పొదుపుకు ఉచితంగా జీపుల పరీక్ష

విజయవాడ, మార్చి 18

పెట్రోలియం పొదుపు చేసేందుకు మహేంద్ర అండ్ మహేంద్ర కంపెనీవారు యీనెల 19 20 తేదీలలో స్థానిక గారంపాటి గా రేజీలో తీసుకొస్తున్నారు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నారు.

ప్రతివారు 45 నిమిషాలపాటు వినిపిస్తారు. ఇంధనం పొదుపు చేయటానికి తీసుకోవలసిన చర్యలను సూచిస్తారు. మూడు నెలల్లోగా జీపు యజమానులు ఏ చర్యలు కనుగుణంగా మరమ్మత్తు చేయించుకోవాలి. ఆ సందర్భంగా లేబర్ పైన ఏది శాతం, స్పేర్‌పార్ట్స్ మీద 7½ శాతం రిబేట్ యిస్తారు

కోస్తాజిల్లాలోని ఏ ప్రాంతానికి చెందిన జీపునైనా పరీక్ష చేస్తారు. ఈ విధంగా భారత దేశంలో 25 కేంద్రాలలో పరీక్ష చేస్తారు. హైదరాబాద్‌లో యిటీవల పూర్తిచేశారు.

ఈవిధంగా జీపులను పరీక్ష చేయించటం వలనఅదనంగా పెట్టుబడుమూడు,నాలుగు శాతం మిగిలి పోతున్నట్టు ఒక సర్వేలో తేలింది.

వేడిక్కడ ప్రతికా విలేకరుల సమావేశంలోమహేంద్రఅండ్‌మహేంద్ర కంపెనీ రీజనల్ సేల్స్ మానేజర్ శ్రీ వి. జి. ఎలా పిల్లిస్, గారంపాటి గ్యారేజ్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ జి. వెంకటేశ్వరరావు శ్రీ జి. వాజీ ప్రసాద్, శ్రీ జి గంగాధరరావు, శ్రీ పి జైరామ్ నాయుడులు హాజరయ్యారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయాల ఏర్పాటు

లోక్‌సభలో మంత్రి వెలడి

న్యూఢిల్లీ మార్చి 18

1974 లో మూడు లేక నాలుగు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ఏర్పాటుచేసే అవకాశం కలదని నేడు లోక్‌సభలో వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ పి సింహ తెలియచేశారు

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మరో రెండు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్ కాన్పూరులో స్థాపించ దలచినట్లు తెలిపినదని, జమ్మూ కాశ్మీర్‌లో ఒకటి, కర్ణాటక ప్రభుత్వం ధార్వాడ్‌లో మరొకటి స్థాపించ నున్నట్లు తెలిపారు

విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా

గత కొద్దిరోజులనుండి బొగ్గుసరఫరా పరిస్థితి తగ్గుదల వున్నప్పటికి పెద్ద విద్యుత్ కేంద్రాలుపరీ బొగ్గుకొరతతో మూతపడలేదని నేడు రాజ్యసభలో ఉక్కు, గనులశాఖమంత్రి శ్రీ కె డి మాలవ్యా తెలియచేశారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కార్యాల్‌రావు తదితరులు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానానికి సమాధానం చెబుతూ కొన్ని రాష్ట్రాల్లో విద్యుత్‌కోత విరించబడిందని అది బొగ్గు కొరత వలన కాదని అన్నారు.

రైల్వేల్లో పారిశ్రామిక సంబంధాలు పరిగా లేకపోయినప్పటికి విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

రైల్వేల్లో పారిశ్రామిక సంబంధాలు పరిగా లేకపోయినప్పటికి విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

5 వ ప్రణాళిక వౌకా నిర్మాణ కేంద్రాలు

5 వ ప్రణాళికా కాలంలో వివిధ రాష్ట్రాల నౌకానిర్మాణ కేంద్రాలు ఎన్నుబడుగలవనకాశాలను గురించ

జూనియర్ డాక్టర్లచే రాజమల్లు ఘెరావో

హైదరాబాద్ మార్చి 17

ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె రాజమల్లు వమ్మ చేస్తున్న జూనియర్ డాక్టర్లు ఈరోజు పాయింట్రం యాక్సిడెంట్ ఘెరావో చేశారు

వివాదాలు పిల్లి కూతల మధ్య మంత్రి ప్రారంభించవలసివున్న సివిల్ ఆసిస్టెంట్ సర్జన్ల సమావేశము వాయిదా వేసుకోవలసి వచ్చింది.

ఆరోగ్యశాఖ అధికారులలేకుండా జూనియర్ డాక్టర్ల ప్రతినిధులను రేపు ఉదయం కలవమనివెళుదుకు మంత్రి అంగీకరించిన తర్వాత ఘెరావోను ఉపసంహరించారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సమావేశ ఉరుగుతున్న ఉస్మానియా మెడికల్ కాలేజి నిర్వహణ మంత్రి వచ్చిన దిగ్గరమండి, ఆయన వెళ్ళిపోయేవరకు జూనియర్ డాక్టర్లు విధులకు బహిష్కరించారు.

సమావేశంలో మంత్రి ప్రసంగించేందుకు వారు అనుమతివ్వలేదు. గందరగోళంమధ్య జూనియర్ డాక్టర్లలో ఒకరు వేదికపైకి వచ్చి సివిల్ అసిస్టెంట్ సర్జన్ల వైఖరిని అడిగినారు. జూనియర్ డాక్టర్లకు సంఘీభావం ప్రకటించినందుకు నమ్మి చేస్తున్నదాక్టరు పిలాహాల దీక్షచేస్తున్నతరుణంలో అసిస్టెంట్ సర్జన్లు సమావేశ జరుపు కోవటాన్ని ఆయన నిలదీశారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ల ఆందోళనకు మద్దతు ప్రకటించిన వారిని ఎవరిని అనిపించలేదు. జూనియర్ డాక్టర్లు సివిల్ అసిస్టెంట్ సర్జన్ల వైఖరిని ఖండించారు. ఈ సంఘటనతో సమావేశం రద్దయింది.

సమావేశంలో మంత్రి ప్రసంగించేందుకు వారు అనుమతివ్వలేదు. గందరగోళంమధ్య జూనియర్ డాక్టర్లలో ఒకరు వేదికపైకి వచ్చి సివిల్ అసిస్టెంట్ సర్జన్ల వైఖరిని ఖండించారు. జూనియర్ డాక్టర్లకు సంఘీభావం ప్రకటించినందుకు నమ్మి చేస్తున్నదాక్టరు పిలాహాల దీక్షచేస్తున్నతరుణంలో అసిస్టెంట్ సర్జన్లు సమావేశ జరుపు కోవటాన్ని ఆయన నిలదీశారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ల ఆందోళనకు మద్దతు ప్రకటించిన వారిని ఎవరిని అనిపించలేదు. జూనియర్ డాక్టర్లు సివిల్ అసిస్టెంట్ సర్జన్ల వైఖరిని ఖండించారు.

ఈ సంఘటన తర్వాత ఆరోగ్యమంత్రి కాలతో ఎక్కి. వెళ్ళిపోతుండగా జూనియర్ డాక్టర్లు ప్రదాన ద్వారాన్ని మూసివేసి ఆయన్ని హెలా చేశారు. కొందరుమంత్రి తరువాత రాజమల్లు వారు డిమాండ్ చేశారు. ఈ తర్వాత మంత్రి జూనియర్ డాక్టర్ల ప్రశ్నలకు సమాధానం మిస్తేందుకు అంగీకరించారు.

కొంత స్తబ్దత తర్వాత జూనియర్ డాక్టర్లు కొన్నింటపై తర్వాతచేయుటకు అంగీకరించిన విషయాలు మంత్రి వెళ్ళేందుకు జూనియర్ డాక్టర్లు అంగీకరించారు.

నిరాహార దీక్ష

జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులతోసహా ముగ్గురు డాక్టర్లు శుక్రవారం అర్ధరాత్రి నుండి జనరల్ ఆసుపత్రిలో నిరాహార దీక్షను ప్రారంభించారు.

ప్రభుత్వ ప్రతినిధులతో జరిగిన తర్వాత పూర్తిగా విఫలమవటంతో యీ తర్వ తీసుకోవలసి వచ్చిందని అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ డి. గోపాల్ విలేకరులకు చెప్పారు.

బహుమానమల్లి జేసులో మరో యిద్దరి అరెస్టు

గుంటూరు, మార్చి 17

